నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | ఏప్రిల్ 17 , 2024 | www.navatelangana.com

టైం పాఠశాలలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

నవతెలంగాణ-హాలియా



స్థానిక హాలియా పట్టణంలో టైం పాఠశాలలో మంగళవారం కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యార్థినిలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు . విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , డైరెక్టర్ కత్తి కోటిరెడ్డి ,మంద నర్సిరెడ్డి , మంద నరేందర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వాసికి ఉగాది మహానంది పురస్కారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ అవార్డుకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన ఆదె సత్యనారాయణ ఎంపికయ్యారు. వృత్తిరీత్యా అనుముల మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపరీక్షల శిక్షకులుగా, తెలుగు అకాడమీ రచయితగానూ రెండు దశాబ్దాలుగా పని చేస్తున్న కృషికి శ్రీ విరాట్ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్, తెలుగు వెలుగు సాహితి వేదికలు ఈ పురస్కారం అందించాయి. హైద్రాబాద్ త్యాగరాయ గానసభలో ఆదివారం అవార్డు అందుకున్నారు. సత్యనారాయణ అవార్డు అందుకోడం పట్ల పలువురు ఉపాధ్యాయులు చేస్తున్నారు.

జహంగీర్ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- కార్యకర్తలతో భువనగిరిలో భారీ ర్యాలీ ,అనంతరం బహిరంగ సభ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ఏప్రిల్ 19న భువనగిరిలో నామినేషన్ వేయనున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండలు తీవ్రత వల్ల ఉదయం 10 గంటల వరకే కార్యకర్తలు, దప్పు కళాకారులు చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి జగదేపూర్ చౌరస్తా వద్ద వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్ వీరయ్యతో పాటూ కేంద్ర, రాష్ట్ర



నాయకులు, నల్లగొండ సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి పలువురు పలువురు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీకి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ కార్యకర్తలు ప్రజలు తరలి రావాలన్నారు. భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీ చేయడాన్ని స్వాగతిస్తూ కవులు, కళాకారులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ వాదులతో పాటు కార్మికులు మద్దతు పలుకుతున్నారని తెలిపారు.

రేపటి నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ

- అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు
- నామినేషన్ తో పాటు అఫిడవిట్ తప్పనిసరి
- 2061 పోలింగ్ స్టేషన్ల లో 17.22 లక్షల మంది ఓటర్లు
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల18 నుండి 25వ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు షెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని వెల్లడించారు. జనరల్ అభ్యర్థులు రూ.25 వేలసెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. నామినేషన్ తో పాటు ఫామ్-26 ద్వారా అఫిడవిట్ దాఖలు చేయలని,ఈ అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు, క్రిమినల్ యాంటిసిడెన్స్ తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. నామినేషన్ కి ముందే ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని, , ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. నల్గొండ లోకసభ నియోజకవర్గంలో 2061 పోలీస్ స్టేషన్లో 17 లక్షల 22,521 మంది ఓటర్లు ఉన్నారని , వీరిలో 18-19 వయసు గ్రూపు వాళ్ళు 60116 మంది ఓటర్లు ఉండగా,85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ 9587 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కి హోం ఓటింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. వీరితో పాటు పిడబ్ల్యుడి ఓటర్స్ 33865 మంది,736 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని అన్ని టీమ్స్ నోడల్ ఆఫీసర్స్ సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ.. ఇప్పటివరకు 9.18 కోట్ల విలువగల నగదు , మద్యం,ఆభరణాలు సీజ్ చేశామని, 3 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లు వాడపల్లి, నాగార్జునసాగర్, అడవిదేవులపల్లిలో ఏర్పాటు చేసి తనిఖీ పటిష్ఠం చేశామన్నారు. వీటితోపాటు ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామన్నారు., ఇప్పటివరకు 184 కేసులలో నగదు ఆభరణాలు వంటివి సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మీడియా నోడల్ అధికారి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్లకు దేశసంపదను దోచిపెడుతున్న బీజేపీ

- ప్రజా గొంతుక ఎండి .జహంగీర్ ను గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



బీజేపీ ప్రభుత్వం కార్పొరేటర్లకు దేశసంపదను దోచిపెడుతున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. మంగళవారం గట్టుప్పల మండల పరిధిలోని వెల్మ కన్నె గ్రామంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరుతూఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ గత 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతునానరన్నారు. తాగు, సాగునీరు, మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ అంబానీ ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని తెలిపారు. రైతాంగచట్టాలను మార్చాలని చూస్తూ రైతులు చేసిన పోరాటం చేసిన ఫలితంగా దిగివచ్చిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపిందన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో ఓ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. మళ్లీ అధికారంలోకి రావడానికి మతాన్ని విడుకుంటుందన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, సీనియర్ నాయకులుగోపాల్ రెడ్డి, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, పడసబోయిన యాదగిరి, నారా పాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తాల్సింది పార్టీ గేట్లు కాదు.. ప్రాజెక్టుల గేట్లు

- పాలన చేతకాక కేసుల పేరుతో కాలయాపన
- ఎన్ని కేసులు పెట్టిన కేసీఆర్ వెంట్రుక పీకలేరు
- పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎత్తల్సింది పార్టీ గేట్లు కాదని ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక సాయి శివ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలన చేతకాక కేసుల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరన్నారు .నేతలు పోయినంత మాత్రాన కార్యకర్తలు, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. కేసీఆర్ కరీంనగర్ వెళ్తానంటే కాళేశ్వరం నీళ్లు ఇవ్వక తప్ప లేదన్నారు.కాళేశ్వరం లేనే లేదన్న కాంగ్రెస్ నేతలు ఎలా నీళ్లు ఇచ్చారని ప్రశ్నించారు.సాగర్ లోనూ నీళ్లు ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గతంలోఇదే పరిస్థితులలో మంచి నీళ్ల పేరుతో నీటిని విడుదల చేసి మూడు లక్షల ఎకరాల పంటను కాపాడిన చరిత్ర కేసీఆర్ ది అన్నారు. పాలేరుకు నీళ్ల పోతున్నా జిల్లాలో రైతులకు నీళ్ల ఇవ్వలేని రండలు కాంగ్రెస్ మంత్రులు అన్నారు.జేబుదొంగలు సీఎం, మంత్రులు అయితే ఇట్లనే ఉంటదన్నారు. ఉద్యమకాలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోన్లు ట్యాప్ చేసిన చరిత్ర కాంగ్రెస్ వాళ్లదే, నాది కూడా ఫోన్ ట్యాప్ చేశారని మంత్రి ఆరోపించారు. ఆంధ్ర మీడియానూ చేతిలో పెట్టుకుని అడ్డమైన రాతలు రాయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నింటిలో తానే ముందు, రేవంత్ రెడ్డి 25 కోట్లు తో పీసీసీ పదవి కొనుగోలు చేశాడని ఆరోపించిన వెంకట్ రెడ్డి, ఇపుడేమో అందరి కంటే ముందు మంత్రి పదవి కాపాడుకునేందుకు రేవంత్ ఇంటి ముందు పడిగాపులు కాస్తున్నాడన్నారు. మిర్యాలగూడకు వచ్చిన కోమటిరెడ్డి ఫోన్‌లో మాద్దతు ధర ఇవ్వన్ని మిల్లును సీజ్ చేయమని కలెక్టర్ కు ఆదేశించాడని, ఆయన వెళ్లిన వెంటనే వంద ధర తగ్గించారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను రైతు బిడ్డను, రైతుల సమస్యల గురించి తెలుసు, అవతలి వైపు మాజీ మంత్రి బిడ్డ, ఆలోచించి ఓటు వేయాలన్నారు .కారు గుర్తుకు ఓటు వేస్తే కేసీఆర్ కు వేసినట్లేనన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ ,రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి ,వర్ధ్య రమేష్ నాయక్ ,కేతావత్ బిలియా నాయక్ ,నేనా వత్ కిషన్ నాయక్, గాజుల ఆంజనేయులు, దిండి ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి ,నాయకులు ఏడుపుల గోవిందు యాదవ్, వల్లపు రెడ్డి ,కంకణాల వెంకట్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, చింతపల్లి సుభాష్ ,రాజనేని వెంకటేశ్వరరావు, ముత్యపు రావ్, లోక్యనాయక్, టీవీ యాస్ రెడ్డి పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నీటిపారుదల శాఖ మంత్రి ,నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు ,భవనాల నిర్మాణ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కోరారు. మంగళవారం నల్లగొండ మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్ గ్రౌండ్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో మిర్యాలగూడ నుంచి అత్యధిక మెజారిటి తేవాలన్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తామన్నారు. పెండింగ్ పనులు చేస్తామన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికులుగా పని చేసి మెజారిటీ తో గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాబోయే ఫలితాలతో మరోసారి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అని రుజువు చేయాలని అన్నారు. ఇదే ప్రోత్సాహంతో మీరంతా కలిసి కట్టుగా పనిచేసి మన ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి తనయులు కుందూరు రఘువీర్ రెడ్డి కు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి దాదాపు లక్షా మెజారిటీ అందించే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ భారతి రాగ్యా నాయక్, స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, రామలింగయ్య, కష్టయ్య,నందిని, సునీత, అరిఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మెజార్టీ ఇచ్చి జానారెడ్డి రుణం తీర్చుకుంటా

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చి పెద్దలు జానారెడ్డి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ను త్యాగం చేసి తనకు అవకాశం కల్పించారని చెప్పారు. జానారెడ్డి సహకారంతోనే ఉత్తంకుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రోత్సాహంతో అత్యధిక మెజార్టీతో తాను ఎమ్మెల్యేగా గెలిచానిని గుర్తు చేశారు. జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డికి పక్కనున్న నాగార్జునసాగర్ నియోజకవర్గం కంటే అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తానన్నారు. అత్యధిక మెజార్టీ ఇప్పించి రుణం తీర్చుకుంటానన్నారు.

భువనగిరిలో ధన బలం , ప్రజాబలం మధ్య పోటీ

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు


మునుగోడు

భువనగిరిలో ధన బలం, ప్రజాల మధ్యక్ష పోటీ జరుగుతుందని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. మంగళవారం మండలంలోని గూడపూర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగమును పెంచి పోషించిందన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు , మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , పగడాల కాంతయ్య , పాండు , లింగయ్య , పరమేష్ , రాములు , ఎంకన్న తదితరులు ఉన్నారు.


నాంపల్లి

నాంపల్లి : భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధి కూలీల, రైతు కూలీల హక్కుల కోసం నిత్యం పోరాడే పార్టీ సీపీఐ(ఎం) పార్టీ అని ప్రతి ఒక్కరూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, కర్ని వెంకన్న, రాములు కృష్ణయ్య, యాదమ్మ, అలివేలు, సైదమ్మ, పార్వతమ్మ, రేణుక, శ్రావణి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని ఇందూర్తి గ్రామంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మహిళలతో కలిసి కరపత్రం పంపిణీ చేస్తూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, కార్మికుల, కర్షకుల కోసం పోరాటం చేసే వ్యక్తిని పార్లిమెంట్ పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల మల్లేష్, ఎండి గౌస్య బేగం, పగిళ్ల మట్టమ్మ, లప్పంగి సులోచన, తదితరులు, పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: నిరంతరం ప్రజల తరఫున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే పేదల పెన్నిధి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామికోరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం జహంగీర్ గెలుపు కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీపీఐ(ఎం) పార్టీ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించినదని పేదలు, కష్టజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న జహంగీర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య, బుస్సు లింగస్వామి, కత్తుల నరసింహ, నారంరెడ్డి, గణేష్, లింగస్వామి, వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



నైపుణ్యతతో ఆర్థికంగా ఎదగాలి

- జెడ్పీసీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహిళలు అల్లికలలో నైపుణ్యతతో ఆర్థికంగా ఎదగాలనిజెడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఏర్పాటుచేసిన నీలగిరి-నిపుణ అల్లికలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రకృతిలో దొరికే సహజ సిద్ధమైన నారాతో, అరటి బెరడుతో అల్లికలు చేయడం నైపుణ్యత సాధించి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. ఆయన వెంట ఏపిడి శారద డిపిఎం అరుణ్, ఎంపీడీవో ఉమేష్, చిట్యాల ఎంపీడీవో జయలక్ష్మి ఏ.పి.ఎం శ్రీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జూమ్ యాప్ ద్వారా ఉచిత శిక్షణ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తయినటువంటి విద్యార్థులకు పాలిటెక్నిక్ 2024 సంవత్సరం పాలీసెట్ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ జూమ్ యాప్ ద్వారా విద్యార్థులకు గణితం,రసాయన శాస్త్రం పైన ఉచితంగా ఆన్లైన్లో శిక్షణ ఇవ్వనున్నట్టు కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత శాస్త్రం ఉపాధ్యాయులు కొలనుపాక శ్రీపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ వివిధ గురుకుల కళాశాలలో ప్రవేశ పరీక్షకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2018 సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో ఈ శిక్షణ పొందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో చక్కటి ర్యాంకులు సాధించి ఈసెట్ ద్వారా అగ్ర శ్రేణి ఇంజనీరింగ్ కళాశాలలో సైతం ప్రవేశం పొందారని అన్నారు. ఆసక్తి కలిగినటువంటి విద్యార్థులందరూ కూడా తనను సంప్రదించాలని కోరారు.



రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- సీఎస్ డీటీ జావీద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించిన, వ్యాపారం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జావీద్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని లావూడి తండాలో రేషన్ షాపును ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఉండాల్సిన బియ్యంకు అదనంగా 12.01 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో డీలర్ చిలువేరు వినోదపై 6ఏ నమోదు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం షాప్‌లో ఉన్న నిల్వలను పక్కనే ఉన్న చిల్లాపురం రేషన్ డీలర్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు. మండలంలోని లావుడి తండాలో లావూరి శంకర్ అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ సోమవారం దాడి చేసి 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అక్రమంగా బియ్యం నిల్వ ఉంచిన దానిలో రేషన్ డీలర్ పాత్ర ఉందనే అనుమానంతో రేషన్ షాప్ లో బియ్యం నిల్వలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన, వ్యాపారం చేసిన, వినియోగదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచినా, కార్డు వినియోగదారులు రేషన్ బియ్యాన్ని డీలర్‌కు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ రేషన్ కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సురేందర్ సింగ్ ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com

మెరుగైన భద్రత కోసం ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-తిరుమలగిరి



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో, గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రఘువీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ పర్యవేక్షణలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు., ప్రజలకు అవగాహన కలిగే విధంగా మెరుగైన భద్రత లక్ష్యంగా మండల పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పారామిలిటరీ సిబ్బంది, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. వారితోపాటు తిరుమలగిరి ఎస్ఐ కె .సత్యనారాయణ , పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా వెంకన్న

నవతెలంగాణ-నాగారం



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన పులుసు వెంకన్న గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ గౌడ సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

కనిపించని హంగామా...





పల్లెల్లో కానరాని సార్వత్రిక సందడి

పార్లమెంట్ ఎన్నికల తేదీ సమీపిస్తున్నప్పటికీ పల్లెల్లో, పట్టణాలలో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల హంగామా ఇటీవలే ముగిసిన విషయం తెల్సిందే. ఇక యంపీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ప్రచారానికి కేవలం 13 రోజుల సమయం మాత్రమే ఉంటుంది .కానీ ఇంతవరకు ఆయా పార్టీల అభ్యర్థుల తరపున ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు కానీ, కార్యకర్తల హడావుడిగానీ కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుండడంతో ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల ఎమ్మెల్యేలు, పార్టీల నాయకులు , కార్యకర్తలు పార్లమెంట్ అభ్యర్థుల కోసం ప్రచారం పై ఆసక్తి చూపడం లేదని చర్చ నడుస్తుంది.

- ఇంకా ప్రచారం ప్రారంభించని అభ్యర్థులు
- ఎన్నికలపై ఆసక్తి చూపని గ్రామీణులు
- ఈ నెల 18న నోటిఫికేషం
- 29 న ఉపసంహరణలు
- ప్రచారానికి 13 రోజులే

నవతెలంగాణ-సూర్యాపేట

గత సెప్టెంబర్ నుండి వరుసగా జరుగుతున్న ఎన్నికలతో ఉమ్మడి జిల్లాలోని పల్లెల్లో, పట్టణాలలో సందడి నెలకొనగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పల్లెలు బావురుమంటున్నాయి.ఈనెల 18న లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడనున్నది. ఇంకా రెండు రోజుల్లో నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగే క్రమంలో గ్రామాలలో మాత్రం ఎన్నికల వేడి కనిపించడం లేదు. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అభ్యర్థుల ప్రచారాలు లేక వెలవెలబోతున్నాయి. ప్రధానంగా నల్గొండ పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రఘు వీర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణ రెడ్డి, బి జె పి నుండి సైది రెడ్డి, భువనగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీపీఐ(ఎం) అభ్యర్థిగా జహంగీర్, బీఆర్ఎస్ అభ్యర్థిగా క్యామ మల్లేష్, బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ లు బరిలో ఉన్న విషయం విధి తమే. ఈ క్రమంలో నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుంచి కొనసాగ నున్నది. ఈనెల 26 న నామినేషన్ల పరిశీలన జరగనుండగా 29న ఉపసంహరణలు అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా జూన్ 4వ తేదీ ఫలితాలు వెలువడనున్నాయి.ఈ క్రమంలో నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అభ్యర్థుల ప్రచారానికి కేవలం 13 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. కానీ ఇంతవరకు ఆయా పార్టీల అభ్యర్థుల తరపున ఉమ్మడి జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు కానీ కార్యకర్తల హడావుడిగాని కనిపించడం లేదు.

రేపు నామినేషన్ లు షురూ....

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఎన్నికల నోటిఫికేషన్ 18వ తేదీన షురూ కానున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈనెల 19,20,22 తేదీల్లో అట్టహాసంగా నామినేషన్లు వేయడానికి ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎన్నికల కంటే నెల రోజుల ముందే హడావుడి ప్రారంభమవుతుంది. అభ్యర్థిత్వంపై స్పష్టత వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎదుర్కొనేందుకు అభ్యర్థులు ఏర్పాట్లను చేసుకుంటారు. కానీ ఈ సారి పార్లమెంట్ ఎన్నికలలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. నామినేషన్ల ప్రక్రియ గడువు చివరిలో ప్రకటించడంతో క్షేత్రస్థాయిలో ఎన్నికల హడావుడి కనిపించడం లేదు. చివరికి అక్కడక్కడ మాత్రమే సమావేశాలు జరుగుతున్నాయి తప్ప బేరసారాలు, విందులు, వినోదాలు, రోడ్ షోలు, భారీ ప్రచారాలు, బహిరంగ సభలో నేటికి కూడా కనిపించకపోవడంతో ఉమ్మడి జిల్లాలో సందడి బోసిపోయింది. దీంతో అభ్యర్థులకు ఖర్చు తగ్గుతుందనే ఆనందం కూడా కనిపిస్తుంది. నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు చొప్పున 14 నియోజకవర్గాలు ఉన్నాయి. అభ్యర్థులు నామినేషన్లు వేసి ఉపసంహరణ అనంతరం మిగిలి ఉన్న 13 రోజులలో ఒక్కరోజు ఒక్కో నియోజకవర్గంలో పర్యటించిన ఇంకా మిగిలేది కేవలం ఐదు రోజులు మాత్రమే. ఈ ఐదు రోజులలో కుల సంఘాలతో సమావేశాలు, మద్దతిచ్చే వర్గాలతో సంప్రదింపులు, రాత్రిళ్ల విందులు, సెటిల్మెంట్లు, బుజ్జగింపులు ఇవన్నీ కూడా సాధ్యం కాని పరిస్థితి గా కనిపిస్తుంది. గతంలో నామినేషన్ దాఖలు చేసేందుకు పది రోజుల ముందు నుంచే హడావుడి ఉండేది. సమావేశాలు , ర్యాలీలు, కార్యకర్తలకు విందు ఏర్పాటు చేసేవారు. కానీ ప్రస్తుతం వాటికి సమయము, నిధులు కేటాయించడం తగ్గింది. ఎన్నికల సంఘం ఒక్కో పార్లమెంట్ అభ్యర్థి కి 70 లక్షలు ఖర్చు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే సాధారణంగా అభ్యర్థులు మూడు కోట్ల నుండి ఐదు కోట్ల వరకు ఖర్చు చేసేవారు. ప్రస్తుతం గడువు తక్కువగా ఉండటంతో కొంతమంది అభ్యర్థులు డబ్బులు మిగులుతాయని భావిస్తుండగా, మరి కొంత మంది మాత్రం 50 నుండి 100 కోట్ల వరకు ఖర్చు పెట్టాలని అంచనా వేసుకున్నట్లు తెలిసింది.

ఎన్నికలపై ఆసక్తి చూపని గ్రామీణులు

అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్ అభ్యర్థి కోసం చేసే ప్రచారంపై ఆసక్తి చూపడం లేదనే చర్చ నడుస్తుంది. ఎంపీ అభ్యర్థుల పరిధిలోని నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పరిధిలో పర్యటించే సమయం కూడా లేకపోవడంతో వారిలో అయోమయం నెలకొంది. ప్రధానంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల పైనే అధికార పార్టీ అభ్యర్థులు ఆశలు పెంచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తీసుకెళ్లి గెలిచేందుకు తపిస్తోంది. ఇక సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ మాత్రం భువనగిరి పార్లమెంట్ లో తమకు కాంగ్రెస్ పార్టీతోనే ప్రధాన పోటీ ఉంటుందని పేర్కొంటున్నారు. గత పూర్వవైభవం కోసం సిపిఐఎం అగ్ర నాయకులు కృషి చేస్తున్నారు. బిజెపి మాత్రం అచ్చే దిన్ కోసం వెతుకులాటలో పడింది. ఏది ఏమైనప్పటికీ పాత, కొత్త అభ్యర్థులతో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు మునుముందు ఏ మేరకు పల్లెల్లో, పట్టణాలలో రాజకీయ వేడిని రగిలిస్తాయో వేచి చూడాలి.

ఎన్నికలకు నియమించిన కమిటీలు బాధ్యతగా పనిచేయాలి

- 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- అసెంబ్లీ సెగ్మెంట్లో సమావేశాలు నిర్వహణ
- పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన కమిటీలు తమ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా నియమించిన అధికారులు వారి బాధ్యతలు చేపట్టవలసిన అంశాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీరాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, బీఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆదిశగా జిల్లాలో ఎంసీసీ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అన్ని చెక్ పోస్టుల్లో మరింత నిఘా ఉంచాలని జిల్లాలో అక్రమ మద్యం, నగదు, బంగారం ఇతర వస్తువులు రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే 18న రెండో విడత ర్యాండమైజేషన్ చేపడుతామని అలాగే సింబల్స్ ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాలుగు నియోజక వర్గాల్లో పోలీస్, సెక్టార్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ తో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో లోపల, బయట కూడా వెబ్కాస్టింగ్ చేపట్టాలని సూచించారు. సీజర్ లో 181 కేసులకు గాను 162 కేసులు పరిశీలన తదుపరి విడుదల చేశామన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణ సిబ్బంది అలాగే ఇతర అధికారులు 7194 మంది ఉన్నారన్నారు. అలాగే 85 ఏండ్లు పైబడిన వృద్ధులు 6070, 40 శాతం అంగవైకల్యం ఉన్న 16949 మందికి 12 డి అందించాలన్నారు. ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,ఆర్.డి.ఓ లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాస్, నోడల్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద అభ్యర్థులను ఓడించాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓటేయండి
- రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అవకాశవాద అభ్యర్థులను ఓడించాలని, సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాలలో సీపీఐ(ఎం) గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్రాంతమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బాఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ భువనగిరి పార్లమెంటు సరిహద్దులు తెలుసా అని ప్రశ్నించారు. వీరు ఏనాడు ప్రజా సమస్యలపై పోరాటం చేయలేదన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని అలాంటి వ్యక్తికి ఓటు అడిగే నైతిక అర్హత లేదన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ 35ఏండ్లుగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై పార్లమెంట్లో గొంతెత్తి మాట్లాడి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే సత్తా సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు మాత్రమే ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులుకడెం లింగయ్య,కడారి లింగయ్య, సంక పెళ్లి సత్యనారాయణ రెడ్డి,మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, నిర్మాల యాకయ్య, మిరియాల యాదగిరి, అబ్రహం, ఆవుల సోమయ్య, నాణ్య నాయక్, మల్లేష్, కేవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శిదేవరకొండ యాదగిరితదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి 18న బుధవారం సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్‌లో జరిగే పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి వారి ఆదాయాన్ని పూర్తిగా తగ్గించిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు కెసిఆర్ రాజులా తెలంగాణను పాలిస్తే అధికారం పోయిన వంద రోజుల్లోనే పార్టీ ఖాళీ అయిందని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, కీతా వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, బషీర్,పుల్లారెడ్డి కౌన్సిలర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

నడిగూడెం మండల కేంద్రంలో

నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నడిగూడెం, మోతె, మునగాల మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకుల సమావేశానికి నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళవారం పాల్గొని మాట్లాడారు. కోదాడ పట్టణంలో ఈ నెల 18న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభకు ప్రతి కార్యకర్త కదిలిరావాలి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్లో నేను గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రతి పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించినా.. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కాగానే కొత్త రేషన్ కార్డులు జారిచేయడం జరుగుతుంది అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆరెస్ పార్టీ కోలుకోవడం కష్టమే ఘాటుగా మాట్లాడారు.గత 30 సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గ ప్రజలను మా కుటుంబ సభ్యులు గా భావిస్తున్నాం అన్నారు.మాకు పిల్లలు లేరు నియోజకవర్గ ప్రజలే మా పిల్లలు అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని కోదాడ కు అత్యధిక మెజార్టీ వచ్చింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం మండలంలోని చింతల కుంట తండా, మర్రి కుంట తండా గ్రామ పంచాయతీ పరిదిలో ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ మార్కెట్ యార్డు కార్మికులకు డాక్టర్ మల్లెల వందన అవగాహన కల్పించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అప్మరక లోకి వెళ్ళడం జరుగుతుందని వివరించారు. తరుచుగా మంచినీళ్ల తాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్ళు, పల్ల రసాలు తీసుకోవాలి సూచించారు.. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి, గొడుగు, తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు.ఆర్స్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాం దుర్గ రెడ్డి, సి హెచ్ ఓ మాలోతు బిచ్చు నాయక్, కమిషన్ శ్రీధర్,సూపర్ వైజర్ స్వరూప కుమారి, ఎం ఎల్ హెచ్ పి లు,డాక్టర్ మణికంఠ రాజ్, డాక్టర్ మచ్చ శిరీష,నరసింహా రెడ్డి, విజయ్ శ్రీలత,వెంకటమ్మ,రజిత, ఖదీర్,మహేశ్వరి, తరమ్మకమల,పాల్గొన్నారు.

వడదెబ్బ పై అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వాతావరణంలో మార్పుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎండకు తోడు వడగాలులు, ప్రకృతిలో మార్పులు, వర్షం వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకట్రావు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో, అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి వడదెబ్బ పై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రత పెరుగుతున్న దృశ్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు అందరి మండల అధికారుల సమన్వయంతో చేయాలని తెలిపారు. వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఐదు పడకలు వడదెబ్బ బారిన పడ్డ వాళ్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డి డబ్ల్యు ఓ వెంకటరమణ, ఎయేచ్ఓ ఏ. కుమార స్వామి, డిపిఓ కే.సూరేష్ కూమార్ ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, చంద్రశేఖర్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతరం పోరాడే వ్యక్తి జహంగీర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఉద్యమాలే ఊపిరిగా,పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్న సీపీఐ(ఎం) పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు. పేదల కార్మికుల కర్షకుల కోసం పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిన వ్యక్తి జహంగీర్ అన్నారు. పాలకుల అవినీతిని ప్రశ్నించే ధైర్యం వామపక్ష కమ్యూనిస్టు అభ్యర్థులకు తప్ప ఏ ఇతర రాజకీయ పార్టీలకు లేదన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో అభివృద్ధి జరగాలన్న పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్నా పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని అది జహంగీర్ ద్వారానే సాధ్యమన్నారు. 10ఏండ్ల బీజేపీ పాలనలో ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రశ్నించే గొంతుక ఎండి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, జోగునూరి దేవరాజ్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తోపుడుబండ్ల కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం చౌరస్తాలో సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని కార్మిక హక్కులను కాలరాస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వాలకు గుణపాతం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. అనేకమంది ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు ఇవ్వాలని వాటితో పాటు ఇంటి స్థలాలు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రకాష్, దయామని, సిఐటియు నాయకులు పానగంటి శీను, గంట యాకోబు, హుస్సేన్, వీరమ్మ, కవిత, మాణిక్యమ్మ, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

నకిలీ స్కీం లలో పెట్టుబడులు పెట్టి మోసపోకండి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మోసపూరితమైన నకిలీ స్కీంలలో లక్షల్లో పెట్టుబడులు పెడితే డబల్ గిట్టుబాటులు అంటూ చైన్ లింక్ స్కీమ్ లతో పెట్టుబడులు పెట్టి మోసపోతున్న కేసులు నమోదవుతున్నాయనిఎస్పీ చందనా దీప్తి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి స్కీమ్ లతో ఒకరి తరువాత ఒకరు చైన్ లింకులతో పెట్టుబడులు పెట్టిన తరువాత మొదటగా కొంత ఇస్తూ ఆశ చూపించి అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టిన తరువాత అడ్రెస్స్ లేకుండా మాయం అయినా తరువాత మోసపోయినామని కేసులు చాలా వస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి స్కీమ్ లలో చేరి మోసపవద్దని తెలిపారు. సోషల్ మీడియా వాట్సాప్‌ల ద్వారా నిరుద్యోగులను ఆసరా చేసుకుని నకిలీ ఉద్యోగాల పేరిట డబ్బులు వసూళ్లు చేస్తూ మోసం చేస్తున్న కేసులు నమోదయ్యాయని తెలిపారు.

ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలి

- రైతులు ఎక్కడ ఇబ్బందులు పడొద్దు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. మంగళవారం ధాన్యం కొనుగోలు, చెల్లింపులు అలాగే మౌలిక వసతులపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో కొనుగోలు విధానం పారదర్శకంగా జరగాలని ఇప్పటివరకు 32,305.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే రైతులకు రూ. 5.50 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వ్యవసాయ అలాగే అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని అలాగే టాబ్ ఎంట్రీలు అదే రోజు జరగాలని సూచించారు. ఎండ తీవ్రత అలాగే అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు చెల్లింపుల్లో ఎక్కడ కూడా ఇబ్బందులు రావద్దని నియమించిన మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డి.ఎం.ఓ నాగేశ్వర శర్మ, డి.ఎం రాములు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ అడ్మిషన్స్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-బీబీనగర్

మాహత్మగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక శిక్షణ మహిళా కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి మూడు సంవత్సరాల డిగ్రీ, ఐదు సంవత్సరాల ఎమ్ఏ ఇండిగ్రేటడ్ ఎకనామిక్స్ కోర్సులకు గాను అడ్మిషన్స్ గడువును ఏప్రిల్ 18 తేదీ వరకు పొడిగించినట్లు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ పాండురంగ శర్మ ఒక ప్రకటన తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో బిజెడ్‌సి, ఎంజెడ్‌సి, ఎంపీసీ, ఎంఎస్‌సిఎస్, బీకాం, బిఏతో పాటు ఐదు సంవత్సరాల ఎంఏ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 18వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కొరకు కాలేజీ వెబ్ సైట్ ను పరిశీలించాలని తెలిపారు.

కలెక్టర్ తనిఖీతో ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-మోటకొండూర్



ఆదివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ తర్వాత వరుసగా రెండవ రోజు ధాన్యం కొనుగోల్లు ఊపందుకున్నాయి. మండలంలోని అన్ని కేంద్రాల్లో వ్యవసాయ అధికారుల నిబంధనల మేరకు పనులను వేగవంతం చేశారు. దాన్యాన్ని తరలించేందుకు లారీలను అందుబాటులో ధాన్యాన్ని తరలించేందుకు వీలుగా ఉంచారు. వ్యవసాయ మార్కెట్లలో ఇంకా వసతులు మెరుగు పరచాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వాగ్దానాలు అమలు చేయని బీజేపీని ఓడించాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి
- 19న జరిగే జహంగీర్ నామినేషన్ సభను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-భువనగిరి



వాగ్దానాలు అమలు చేయని బీజేపీని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. మంగళవారం దుంపల మల్లారెడ్డి గారి ట్రస్ట్ భవనంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐద్వా జనరల్ బాడీ సమావేశం అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం ప్రజల మధ్యల ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ 2014 ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద పేదవారికి ఇల్లు కట్టిస్తామన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కార్మిక హక్కులను కాపాడుతామని స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాని ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పినారు. ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయని బిజెపి ని ఓడించాలని అన్నారు. మరోపక్క మహిళల పైన లైంగిక వేధింపులు దళితులపైన, గిరిజనుల పైన దాడులు, అభ్యుదయ వాదుల పైన, పౌర హక్కుల పైన దాడి చేస్తున్న బిజెపికి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. బిజెపి కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్న బిజెపిని మే 13న జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యలను పార్లమెంటులో వినిపించాలంటే ఎండి జహంగీర్ గారి గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎస్ ఆశాలత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి దేశ సమగ్ర అభివృద్ధికి ప్రజాస్వామ్య హక్కులు లౌకిక విలువలను రాజ్యాంగ పునాదుల పరిరక్షణ కోసం దేశ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు దేశానికి అవసరమని అందుకే సుత్తికొడవలినక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి సిపిఎం అభ్యర్థి నీ గెలిపించాలని అన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దయ్యాల లక్ష్మి, మాయ రాణి, దయ్యాల ఉమా, లావణ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ర్యాలీ, సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ ఏప్రిల్ 19న నామినేషన్ వేయడం జరుగుతుందని ఈ నామినేషన్ సందర్భంగా జరిగే ర్యాలీ బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు మంగళ వారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా ఉదయం 10 గంటలకు భువనగిరి రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, ప్రిన్స్ సెంటర్ మీదుగా ఏఆర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్యతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పార్లమెంట్ పరిధిలోని వివిధ జిల్లాల నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసే సీపీఐ(ఎం)ని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ నామినేషన్ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన కురుమ సంఘం నాయకులు

నవతెలంగాణ-రాజపేట



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్టలో తననివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వస్పరి సుధాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వివిధ గ్రామాల అధ్యక్షులను, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలను సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరినట్టు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్, కోరే వీరయ్య, పుప్పాల నరసయ్య, బింగి కరుణాకర్, బీజన నరేందర్, చిట్యారి కుమార్, దయ్యాల శ్రీను, మాయ కోటిరాజు, ఉపేందర్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)రూరల్

మండల పరిధిలోని తిమ్మాపూరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రమేష్‌కి ఫస్ట్‌ఎయిడ్ బాక్స్(ప్రథమ చికిత్స పెట్టె) ను ఆశవర్కర్ ఆర్ రజిత అందజేశారు. ఉపాధి హామీ పని చేసే కూలీలకు పనిప్రదేశంలో గాయాలైనచో ప్రథమ చికిత్స అందించటం నిమిత్తం గ్రామ పంచాయతీకి అందచేసి పనీప్రదేశానికి ఉపాధి హామీ ఎఫ్ఏ ద్వారా పనిప్రదేశంలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి రమేష్, ఆశవర్కరు ఆర్ రజిత, ఏఫ్ఏ ఎస్ రవిందర్ రెడ్డి, కారోబార్ కోల మచ్చగిరీ పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ పార్టీలను ఓడించాలి

- సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దుపటి వెంకటేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పెట్టుబడిదారీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించి, భువనగిరి పార్లమెంటు పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని, ఆ పార్టీ ఆలేరు మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ బిజెపి పార్టీ పబ్బం గడుపుకుంటుందన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య వైద్యం, సాగు, త్రాగు, కార్మిక నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమన్ని ఉర్రూతలు ఊగించిన చరిత్ర సిపిఐ ఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ దని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న నాయకులందరూ ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకున్న మద్యం, డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ ఎం అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జూకంటి పౌల్, పిక్క గణేష్, బుగ్గ నవీన్, నల్లమాస తులసయ్య, సంఘీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ డాల్ఫిన్ హోటల్‌లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ బండారు రవివర్ధన్‌ని కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ భువనగిరి మండల విద్యాధికారి బండారు రవి వర్ధన్ గత కొన్ని సంవత్సరాలుగా బీఎస్పీలో కొనసాగారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు,దర్గాయి హరిప్రసాద్, కొల్లూరి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు అశోక్ వర్ధన్,బుగ్గ మైసయ్య,23వ వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు కర్నాల సుదర్శన్ తోట మహేందర్ నువ్వుల రాజు ఈశ్వర్ బాబు పాల్గొన్నారు.

19న భువనగిరిలో సీపీఐ(ఎం) రోడ్ షో

- వేలాదిగా పాల్గొని జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 19న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి యండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రోడ్ షో కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపును కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ప్రజల పైన అనేక భారాలు మోపిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెట్టడం తప్ప వారికి చేసిన పనులు ఏమీ లేవన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ఓడించి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్నాయి ఎర్రజెండా అభ్యర్థి ఎండి జాహంగీర్‌ని గెలిపించాలని కోరారు. 19 నాటి రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి. నాగయ్య, రాష్ట్ర రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, టి. జ్యోతి, డిజి. నరసింహారావు, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, జాన్ వెస్లీ, టి. సాగర్, మల్లు లక్ష్మి, ఎండి అబ్బాస్, పి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారని నర్సింహ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, మాజీ సర్పంచ్ రాసాల నిర్మల, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్, శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, సభ్యులు మధ్యపురం బాల నర్సింహ, మచ్చ భాస్కర్, ఉడుత వెంకటేష్, ఎంఏ. రైహిమాన్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులుగా శివ, రాజు

నవతెలంగాణ-భువనగిరి



ఎస్ఎఫ్ఐ భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా చింతల శివ, కార్యదర్శిగా లావుడియ రాజు ఎన్నికైనారు. ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ఎన్నికైనారు. నూతన కమిటీ 21 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావడం ఈ మహాసభలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,800 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలన్నారు. జిల్లాలోని గ్రామాలకు సమయానికి అనుగుణంగా బస్సులు రావాలని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికకు సహకరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర, జిల్లా కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నూతన జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శివకుమార్ వేముల నాగరాజు, ర ఈర్ల రాహుల్ ఉపాధ్యక్షులు కుకుట్ల శివాని, కాసుల నరేష్, సాయినాథ్, కమిటీ సభ్యులు బర్రె రాజు, ఉదయ్, శ్రీనివాస్, జగన్ భవ్య, ఉదయ్ ప్రశాంత్, ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ జల్లబిక్షపతి గౌడ్ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు సింగల్ విండో డైరెక్టర్, జిట్ట మల్లారెడ్డి, పాల సంఘం చైర్మన్ సత్తయ్యతో పాటూ మరో 50 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన గౌడ సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, బూత్కూరి నర్సిరెడ్డి, దామోదర్ రెడ్డి, బసవయ్య గౌడ్, బూరుగు స్వామి గౌడ్, శ్రీను, మరో 20 మంది చేరారు. అలాగే జిల్లా అధ్యక్షులు అన్న సంజీవరెడ్డి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, సిలువేరు బాలరాజ్, కేదారి గౌడ్, సురేందర్, బల్ల యదేష్, జిల్లపాండు, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్: మోటకొండూరు మండలం మేడికుంటపల్లి గ్రామం నుండి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట బీర్ల నిలయంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పన్నాల బుచ్చి రెడ్డి, అంజి రెడ్డి, రామిడి మల్లారెడ్డి, పన్నాల ప్రతాపరెడ్డి, పన్నాల విట్టల్ రెడ్డి, పన్నాల రామ్ రెడ్డి, కొత్తపేట చంద్రయ్య, కొత్తపేట పెద్ద చంద్రయ్య, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, విట్టల్, మల్లేష్, శంకర్ రెడ్డి, నరసయ్య స్వామి, తదితరులు ఉన్నారు.

భువనగిరి ఎంపీ సీటు కాంగ్రెస్‌దే



- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, మెజార్టీ స్థానం మీదనే పోటీ ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశం సాయి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. ఈ సభ ఎన్నికల సన్నాహకసభ లాగా లేదని విజయోత్సవసభ లాగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. వంద మంది ఎమ్మెల్యేలతో వచ్చి మునుగోడు ఉప ఎన్నికల్లో తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనని ఓడించారని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల మాయమాటలతో పరిపాలించి చిప్ప చేతికిచ్చిపోయాడన్నారు. భువనగిరి నియోజకవర్గం లో కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఈ ప్రాంతంలో ఉండగా ఇక్కడ ఏ పార్టీ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి వెనుక కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నారని భరోసా ఇచ్చారు.

కార్యాకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుటా: ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఎమ్మెల్యే ఎన్నికలో కష్టపడి పని చేసిన కార్యాకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుటామని ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్నారు. భారీ మెజారిటీతో చామల కిరణ్ రెడ్డి గెలిపిస్తే ఢిల్లీ నుంచి భారీగా నిధులు తెచ్చుకోవచ్చన్నారు.

రాష్ట్రంలో ప్రజాప్రాలన కొనసాగుతోంది: భువనగిరి ఎమ్మెల్యే కుంభం

రాష్ట్రలో ప్రజాపాలన కొనసాగుతోందని, వచ్చే ఎన్నికలో అత్యధిక ఎంపీ స్థానాలు కైవసం చేసుకుని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారింలో వచ్చి దేశం మొత్తం ప్రజాపాలన కొనసాగిస్తూందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండే వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. నాలుగు వందల కోట్లు రూపాయల నిధులు తెచ్చి బునియది గాని కాల్వ, పిల్లయిపల్లి కాల్వ, ధర్మారెడ్డి కాల్వలను పూర్తి చేస్తామన్నారు.

నేను లోకల్ వ్యక్తిని: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

కొంత మంది తనని లోకల్ కాదని దృష్ప్రచారం చేస్తున్నారని తాను లోకల్‌వ్యక్తినేనని తుంగత్తురి నియోజకవర్గం శాలిగౌరారం మండలం తనదని భువనగిరి కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండె సంజీవ, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభీవాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కో అర్డినేటర్ నీలం పద్మ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, కుంభం కీర్తిరెడ్డి, వెంకటేశం ఉన్నారు.

కురుమలకు సమానమైన వాటా దక్కాలి

నవతెలంగాణ-రాజపేట



కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా దక్కాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మరియు వారి కార్యవర్గాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల్లో చదువుకున్న యువతరం ముందుకు నడిచి భవిష్యత్ తరాలకు బాటలు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బింగి కరుణాకర్, సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, గౌరవ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, కురుమ సంఘం నేతలు ,కోరె వీరయ్య బీదన నరేందర్, మాయకోటి రాజు, చెట్కురి కుమార్, బైర పాండు, దయ్యాల శ్రీను, బండ లింగయ్య, మాపు భాస్కర్, ఎమ్మ శ్రీను, కాకల్ల ఉపేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డీసీపీకి వినతి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర సార్ని ఆఫీసులో కలిసి పలు విషయాలపై బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. స్వర్ణగిరి భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద ప్రజలు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు ప్రమాదానికి గురవుతున్నందున పోలీస్ పికెట్ ట్రాఫిక్ పోలీస్‌లను వీకెండ్‌లో 20 నుండి 30 వేల భక్తులు రాకపోకలు ఉన్నందున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలన్నారు. జిల్లాలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రాత్రి వేళల్లో గ్రామాలలో దోపిడీకి గురవుతున్నందున పోలీసులను పెట్టాలని పలు విషయాలపై మాట్లాడిన తనంతరం డీసీపీ సార్ స్పందిస్తూ తప్పకుండా బైపాస్ వద్ద ట్రాఫిక్ పోలీసులను పెడతామని ఎలక్షన్ లోనికి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాత్ ఏర్పాటు చేశామని దోపిడి దొంగలను పట్టుకుని ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తాం అన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్ , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరి, బిజెపి నాయకులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్, పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందించలేకపోయారు

- ఇంటింటి ప్రచారంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించలేకపోయిందని, నిరంతరం ప్రజా సమస్యలపైన అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తున్న భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ ఎంపీ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని పోచంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థి సంఘం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాడుతున్న జాంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలంతా ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వివిధపార్టీల నాయకులకు డబ్బు సంచులతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని ప్రజల బాధలు కష్టాలను పట్టించుకోలేదన్నారు. గతంలో గెలిచిన పాలకులు భువనగిరి ప్రాంతాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు కనీసం ప్రజల సమస్యలపై చట్టసభలో మాట్లాడలేదన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థులకు పార్లమెంట్ సరిహద్దులు కూడా తెలియదన్నారు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికై పనిచేస్తాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ నాయకులు దుబ్బాక జగన్, యాదగిరి పాల్గొన్నారు.

శ్రీరామనవమి, కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీరామనవమి పురస్కరించుకొని, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కొరకు ఆలేరు పట్టణ , మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఆలేరు పట్టణంలో బొడ్రాయి వద్ద, ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, పోచమ్మ గుడి వద్ద, రెడ్డిగూడెం లోని రామాలయం, సాయి గూడెం రాముని బండ వద్ద, రామాలయంలో, మండలంలోని కొలనుపాక, రాఘవాపురం, టంగుటూరు, షారాజీపేట, గొలనుకొండ, తూర్పు గూడెం, మంతపురి, శర్బానాపురంతో పాటు పలు గ్రామాలలో ఆలయాల వద్ద షామియానాల ఏర్పాటు, చలువ పందిళ్ళ ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 17 . 2024 | www.navatelangana.com

శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

శ్రీరామనవమి సందర్భంగా పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో భాగంగా మంగళవారం గణపతిపూజ, స్వస్తిపుణ్యావచనం, ధ్వజారోహణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం-లత దంపతులు, దేవాలయ ఛైర్మన్ బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మొగుదాల రమేశ్‌గౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దాచేపల్లి ప్రకాశ్, పోలోజు శ్రీధరాచారి, బొడిగె బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, మంచికంటి భాస్కర్, సందగల్ల సతీశ్‌గౌడ్, బొబ్బిళ్ల శ్రీరాములు, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డికి క్యామ మల్లేష్ పరామర్శ

నవతెలంగాణ-భువనగిరి



హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డిని భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు మంగళవారం పరామర్శించారు.

పేదల పెన్నిధి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపు

నవతెలంగాణ-మద్దిరాల



పేదల పెన్నిధి భువనగిరి సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గారిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండలం లోని గోరంట్ల గ్రామంలో జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ కరపత్రాలు ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించిన సిపిఎం అభ్యర్థి జాంగిర్ ని గెలిపిస్తే మద్దిరాల మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు నేడు అధికారంలో ఉన్న పాలకులు పేదలపై భారాలు మోపుతూ పెద్దలకు రాయితీలు కల్పిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు దళితులు గిరిజనులపై దాడులు హత్యలు జరుగుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పరిపాలన కొనసాగిస్తున్న మోడీ రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.నిరంతరం నిరంతరం ప్రజా సమస్యలే ధేయంగా పనిచేస్తున్న ఉద్యమ నాయకుడు జహంగీర్ ని ప్రజలందరూ ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, గ్రామ శాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్, గ్రామ శాఖ నాయకులు నాయకులు పోలోజు సైదులు, గంధసిరి ఎల్లయ్య, పాల్వాయి కవిత, దీకొండ రంగయ్య, దీకొండ ఎంకన్న, నరసయ్య, కన్నె వీరన్న, మల్సూరు, శ్రీశైలం, దేవేందర్ రెడ్డి, దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మకానికి పాప.. కాపాడిన పోలీసులు

- 6 గురు నిందితుల అరెస్ట్
- పిల్లల అమ్మకానికి పాల్పడం నేరం
- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



పాపని అమ్మకానికి పెడుతుండగా పోలీసులు దాన్ని అడ్డుకొని ఆరుగురిని అరెస్ట్ చేసిన సంఘటన సోమవారం సాయంత్రం మునగాల పోలిసు స్టేషన్ పరిధిలోని మొద్దుల చెరువు స్టేజివద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే వెల్లడించారు. నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండా గ్రామానికి చెందిన మేరావాత్ పూల్ సింగ్ అనే వ్యక్తి తన కూతురు రాజేశ్వరి కి మొదటి సంతానముగా ఆడపిల్ల పుట్టగా మళ్లి రెండవ సంతనగా 20 రోజుల క్రితం కూతురు జన్మించింది. రాజేశ్వరికి ఇద్దరు కూడా ఆడపిల్లలు సంతానం కలగటంతో ఆమెకు ఆర్థికముగా భారం అవుతుందని పుట్టిన పాప ను ఎవరికైనా పిల్లలు లేని వారికి అమ్మి డబ్బులు సంపాదిస్తే కూతురు బాగు పడుతుందని అనుకోని తన కూతురు రాజేశ్వరికి విషయం చెపితే ఒప్పుకోదని తండ్రి భావించాడు.ఈ క్రమంలో తన మేన కోడలు మేరావత్ దుర్గ కు గతంలో హాస్పిటల్ లో స్వీపర్ గా పరిచయమైన షేక్ సైదమ్మ ద్వారా పరిచయమైన ముడావత్ రాజా నాయక్ తో పిల్లల్ని దత్తత చేసుకొనే వారి గురించి వారు అడిగారు. అతను తనకు తెలిసిన వారు ఉన్నారని అందుకు గాను పాపను అమ్మగా వచ్చిన డబ్బులలో కొంత డబ్బు తీసుకొనే విధంగా వారితో ముడావత్ రాజా నాయక్ ఒప్పందం చేసుకున్నాడు.అనంతరం తనకు పరిచయం ఉన్న శివనేని నాగమణి తో ఇద్దరు కలిసి ఒప్పందం చేసుకున్నారు. వారు ఇద్దరు కలిసి విజయవాడకు చెందిన గరికముక్కు విజయ లక్ష్మి, వాడపల్లి అశోక్ కుమార్ లను మధ్యవర్తులుగా మాట్లాడుకొని రూ.3,00,000 కు అమ్మేట్లు ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందం లో భాగంగా పాపను ఒక సారి చూసిన తర్వాత మాట్లాడుకుందామని చెప్పి మునగాల మండలం మొద్దులచెరువు స్టేజ్ వద్దకు పాపను తీసుకొని రమ్మని చెప్పారు. దీంతో పథకం రచించిన వారంతా కలిసి పాప తల్లి రాజేశ్వరికి మాయ మాటలు చెప్పి సోమవారం సాయంత్రం 6గంటలకు మొద్దులచెరువు స్టేజ్ దగ్గరలో గల ఖాళీ స్థలంలోకి వచ్చారు. ఆ సమయములో వారు పాపను రాజేశ్వరి చేతుల నుండి బలవంతంగా లాక్కొగా రాజేశ్వరి గట్టిగా ప్రశ్నించగా పాపను మీ నాన్న మాకు రూ.3,00,000 కు అమ్మినాడని చెప్పటంతో ఆమె ఏడుస్తూ తన పాపను తన దగ్గరకు తీసుకొనే ప్రయత్నం చేయగా వాళ్ళు ఇవ్వక పోవటంతో గట్టిగా కేకలు వేసింది. దీంతో చుట్టూ ప్రక్కల వాళ్ళు చూసి అక్కడికి వెళ్ళి విషయం తెలుసుకొని పోలీస్ లకు సమాచారం ఇచ్చారు. వెంటనే మునగాల పోలీస్ లు అక్కడ కు వెళ్లటం తో వారిని చూసిన నిందితులు పారిపోతుండగా పోలీస్‌లు వారిని వెంబడించి పట్టుకొని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారు నేరం ఒప్పుకోవడంతో మునగాల స్టేషన్‌లో వారిపై కేసు నమోదు చేశారు. అరెస్ట్ చేసిన ఆరుగురిని కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఇంకా నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్పీ వివరించారు. వారి నుండి 6 సెల్ ఫోన్స్ రికవరీ చేసినట్టు తెలిపారు. పిల్లలను అమ్మడం నేరమని, ఈ రకమైన నేరానికి పాల్పడిన, ప్రోత్సహించిన, ప్రలోభపెట్టిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. . ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, మునగాల ఎస్సై అంజి రెడ్డి,సి.సి.యస్ ఎస్సై సాయి ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ పై విజిలెన్స్ దాడులు



- 50 నుండి 60 కోట్లకు పైగా కుచ్చుటోపి
- 95 బ్యాగులు సీఎంఆర్ బస్తాలు మాత్రమే ఉన్నాయి

నవతెలంగాణ- కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ పై విజిలెన్స్ అధికారులు అడిషనల్ కలెక్టర్ లతా ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. రైస్ మీల్లులో ఉన్న సీఎంఆర్ నిలువల ను తనిఖీ చేశారు. గత సంవత్సరంలో సీఎంఆర్ రైస్ ఎఫ్ సి ఐ కి బాకీ ఉన్నట్లు తెలిపారు. సీఎంఆర్ రైస్ ఖరీఫ్ లో భాగంగా 2022-23 సంవత్సరంలో రైస్ మిల్లుకు ధాన్యం 23325 టన్నులు అలాట్ అయింది. దానికి సిఎంఆర్ రైస్ కింద 15,628 రైసు ఇవ్వాల్సి ఉంది. దానికి 7067 టన్నులు మాత్రమే ఇచ్చాడు. ఇంకా 8607 టన్నుల రైస్ బాలన్స్ ఉంది. ... రభి లో భాగంగా 15,535 టన్నుల ధాన్యం ఇచ్చాం.. 10804టన్నుల బియ్యం అవుతుంది. 202 టన్నుల రైస్ ఎఫ్ సి ఐ కి పంపించాడు . మిగతా రైస్ మొత్తం టెండర్ లో వెళ్లిపోయినది అనీ అధికారులు తెలిపారు.2023- 24 ఖరీఫ్ 4102 ధాన్యం పంపించారు. దీనికి 2748 టన్నుల రైస్ కాగా... 261 టన్నుల బియ్యం ఎఫ్సీఐకి పంపించాడు అని తెలిపారు. సుమారు 22 వేల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎఫ్సీఐకి బాకీ ఉన్నట్లు తెలిపారు. 60 కోట్ల కు పైగా అవినీతి జరిగిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ దాడులలో ఆర్డీవో సూర్యనారాయణ, డిఎం సివిల్ సప్లై రాములు, డిపిఓ సురేష్ కుమార్, డిఆర్డిఓ ప్రసాద్ రాజు, విద్యుత్ ఏడిఈ వెంకన్న, తాసిల్దార్లు సాయి గౌడ్, రవికుమార్, హేమలత, ఆంజనేయులు, ధ్రువ కుమార్, రూరల్ సీఐ రజిత రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ,పంచాయతీరాజ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుచేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పోర్టుఫోలియో జడ్జి, హైకోర్టు జడ్జి ఈవీ వేణుగోపాల్‌ను మంగళవారం హైకోర్టులో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, జాయింట్ సెక్రటరీ జెల్ల రమేశ్, స్పోర్ట్స్ సెక్రటరీ మక్తాల నర్సింహా, సీనియర్ న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, వాకిటి నర్సింహారెడ్డి, బాల్యం వెంకటాచలం, ముత్యాల సత్తిరెడ్డి, పాల పరమేశ్, న్యాయవాదులు ఉన్నారు.

ప్రమాదవశాత్తూ గుడిసె దగ్ధం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రమాదవశాత్తు కళ్లెం యాదగిరికి చెందిన గుడిసే దగ్ధమైన ఘటన మండలంలోని మునిపంపుల గ్రామ పరిధిలోని బోటిమీది గూడంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతమైన మాట్లాడుతూ గుడిసె దగ్ధమై నిరాశ్రయులుగా మారిన కళ్లేం యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంట్లో నగదు, వంట సమాను, బట్టలు కాలిపోయాయని ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి నష్టాన్ని అంచనావేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, తాల్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, జంపాలఉమాపతి, తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శివ కుమార్, భూడిద భిక్షం, జంపాల ఉమాపతి, నోముల రమేష్, యాదాసు నర్సింహ్మ మేడి భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడు మృతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ట్రాక్టర్ బోల్తాపడి ఓ యువకుడు మృతి చెంది, మరోకరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సురవి కౌశిక్ హయత్ నగర్ పదవ తరగతి చదువుతున్నాడు. గ్రామంలో జరుగుతున్న దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా తమ స్నేహితులు ఆరుగురు కలిసి గ్రామానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం సురివి కౌశిక్ ఇంట్లో ఉన్న ట్రాక్టర్‌ని సరదాగా నడుపుదామని ఊరు బయటకు తీసుకెళ్లగా ఉత్తరప్రదేశ్ కు చెందిన శివం(16) ట్రాక్టర్‌ని నడుపుతుండగా మిగతా స్నేహితులు 5గురు టాక్టర్‌పై కూర్చునే ఉన్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో శివం అక్కడికక్కడే మృతి చెందగా, సాయి అనే ఇంకో యువకుడు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా సాయిని చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రి హైదరాబాదుకు తరలించగా శివం మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



- జిల్లా కలెకర్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే సెక్టోరియల్ ఆఫీసర్లకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, తమ పరిధిలోని రూట్ మాపులపై అవగాహన ఉండాలని, సెక్టోరియల్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్‌లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. పోలింగ్ విధానంలో రిటర్నింగ్ ఆఫీసర్ కు ప్రిసైడింగ్ ఆఫీసర్ కు మధ్య అనుసంధానకర్తగా సెక్టోరియల్ అధికారి ఉంటారని, వారి ఆధీనంలో 12 పోలింగ్ కేంద్రాల వరకు ఉంటాయని, వాటిని పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి సెక్టార్ ఆఫీసర్లకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కే.నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఎన్నికల ఖర్చును ఖచ్చితంగా నమోదు చేయాలి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చును ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టరు హనుమంత్ కే.జండగే ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్ పెండీచర్ అబ్జర్వర్స్, అకౌంటింగ్ టీముల సభ్యుల అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల పరిశీలనకు వచ్చే ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లకు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, జిల్లా ఎక్స్పెండీచర్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వరెడ్డి, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

కథలు రాయడం.. చదవడంతో తెలుగు భాషపై పట్టు



నవతెలంగాణ-చౌటుప్పల్

కథలు రాయడం, చదవడం వల్ల తెలుగు భాష మీద పట్టు సాధించవచ్చని చందన స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా చందన స్కూల్‌లో విద్యార్థులకు తెలుగు కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లోని విజేతలకు హెల్త్ కమ్యూనిటీ ఆఫీసర్ బడుగు శ్రీరాములు ఏర్పాటుచేసిన నగదును మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను మరుగున పడకుండా చూసే బాధ్యత మనదేనన్నారు. కథల ద్వారా తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్న పిల్లల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి బి.నవల, ద్వితీయ బహుమతి జి.చరణ్‌తేజ్, తృతీయ బహుమతి జి.భువనేశ్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మోటకొండూర్

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి సమక్షంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి మరియు మోటకొండూరు మండల మాజీ ఉపసర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో మెడికుంటపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పన్నల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో 100 మందికి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు నెమ్మని సుబ్రహ్మణ్యం, సిరాబోయిన మల్లేష్ యాదవ్, కార్యదర్శి భాస్కరుని రాగునాథ రాజు, ఆలేరు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మోటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ పాల్గొన్నారు.

సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి

- విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



లోకసభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించే ప్రక్రియలను ఒక్కో సిబ్బంది తో వారు చేయవలసిన విధులపై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా ఫోటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లకు సంబంధించి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల కోసం ప్రత్యేకించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించే నివేదికలు జాగ్రత్తగా పరిశీలించి పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లోకసభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్, ఎన్నికల అనుమతులను ఇచ్చే సువిధ విభాగం, ఎన్నికల వ్యయనిర్వహణకు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ విభాగాలను తనిఖీ చేసి ఆయా టీముల పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఏ-గ్రేడ్‌లో కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌లో కొనుగోలు చేయాలని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి మాట్లాడుతూ తూకంలో 40 కిలోల 600 గ్రాములకు బదులుగా 41 కిలో పైగా ధాన్యం వేసి రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు మంచి ధాన్యాన్ని కూడా తాలు ధాన్యమని చెప్పి రైతులను మోసం చేస్తూ రైతులకు నష్టం కలగజేస్తున్నారు. రైతులకు మోసం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పోచంపల్లి మండల ప్రాంతాన్ని మూసి పరివాహక ప్రాంతం పేరుతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పోచంపల్లి మండల వ్యాప్తంగా పండిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్గా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని వారు అన్నారు. పోచంపల్లి మండల వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు వీరితోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి పల్లె లింగస్వామి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు రాజు ఆధ్వర్యంలో దాదాపు 100 మంది బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు హైదరాబాదులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో బొల్లెపల్లి అనిల్, గుండు కృష్ణ గౌడ్,సోమరపు రవి,బుడ్డ కృష్ణ, చింతకింది రమేష్,కోట మహేందర్,కోట ఉపేందర్, కోట కిరణ్,కోట చందు తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికకు సహకరించిన చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్ లకు పల్లె లింగస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం దాటింది

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లక్ష 3 మూడు వేల టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి మరొక టెంటు ఏర్పాటు చేయాలని కేంద్రం ఇన్చార్జి నాగరాజుకు సూచించారు. జిల్లావ్యాప్తంగా కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ట్యాబ్‌లలో కూడా వెంటనే ఎంట్రీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 80 కోట్ల రూపాయలు పంపిణీ రైతులకు చేసినట్లు తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేదని, ఓఆర్ఎస్‌తో కూడిన మంచినీటిని రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాలలో ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయని ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిసిఓ కిరణ్ కుమార్, ఎమ్మార్వో జమీరుద్దీన్, డిటిసిఎస్ జ్యోతి, అసిస్టెంట్ రిజిస్టర్ మహమూద్ అలీ, మానిటరింగ్ ఆఫీసర్ సుమానంద్, సీఈవో జగన్మోహన్ రెడ్డి, కేంద్ర ఇన్చార్జి శీలం నాగరాజు, రైతులు ఉన్నారు.

నీటి సమస్య లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వేసవికాలంలో గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో త్రాగు నీటి సరఫరా ఇతర పనుల ప్రగతి పై నార్కట్‌పల్లి, చిట్యాల మండల పరిధిలోని పంచాయితీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అడిషనల్ పీడీ. నవీన్ ఉపేందర్ రెడ్డి, క్లస్టర్ ఏపీడి, డి ఈ నరసింహ, ఎంపీడీవో ఉమేష్, చిట్యాల ఎంపీడీవో జయలక్ష్మి, ఎంపీ ఓ సుధాకర్, , పంచాయతీరాజ్ ఏఈ మోహన్, . ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ అరుణ్, చిట్యాల ఎంపీ ఓ .సత్యనారాయణ , ,సూపరింటెండెంట్, ప్రదీప్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనులు అస్తవ్యస్తం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో పరిశుధ్యపనులు అస్తవ్యస్తంగా మారాయని కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ నాయకులు బీజని భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజురోజుకు ఆలేరు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ సక్రమంగా లేదని చెప్పారు. శ్రీ కనకదుర్గ ఆలయం రోడ్డు వాగు వద్ద వ్యర్థాలు వేస్తుండడంతో దుర్వాసన వస్తుండడంతో ప్రజలు వాహనదారులు కంపు భరించలేకపోతున్నారని చెప్పారు. సుభాష్ నగర్ తో పాటు, పట్టణంలోని ప్రధాన వీధులలో, అలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ మైదానంలో చెత్త పేరుకుపోయిందని వివరించారు.పురపాలక సంఘ అధికారులు, పాలకవర్గం ఆలేరు పట్టణ పారిశుధ్యం సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు.

రాజగోపాల్ రెడ్డిని కలిసిన శ్రీకాంత్

ఆలేరుటౌన్ :మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com

ఫ్యాన్లు, లైట్లు అందజేత



నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ వాసవి కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్టడీ హాల్ కు నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి మనవరాలు వర్షిత పుట్టినరోజును పురస్కరించుకొని రెండు ఫ్యాన్లు, మూడు లైట్లు అందజేశారు. స్టడీ హాల్ కు ఫ్యాన్లు అందజేసిన వారికి నిరుద్యోగ యువత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, సైదులు, అంజనేయులు,శంకర్, సాయి, గిరి, రాములు పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన మెదుగు శ్రీకాంత్ వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి నిడమనూరు మండలం లోని ముకుంద పూరం గ్రామానికి చెందిన డ్రైవర్ నరేందర్ టీఎస్ 05 యుడి 7213 గూడ్స్ వాహనంలో 60 బస్తాలలో 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా అందిన సమచారం మేరకు మాటు వేసి వెంకట్రాద్రి పాలెం వద్ద పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. డ్రైవర్ ను అరెస్టు చేసి బియ్యం తో పాటు వాహనాన్నీ స్వాధీన పర్చుకునట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతతోనే కరువు

- అన్నదాతకు అండగా బీఆర్ఎస్
- ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.25 వేల పరిహారమివ్వాలి
- బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో వందేండ్ల అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే కరువు ఏర్పడిందని, పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, కనీసం తాగునీరు దొరకని పరిస్థితి ఉందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే గ్రామాల్లో బోరుబండ్ల మోత మోగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. కేవలం కేసీఆర్‌ను బధనాం చేయాలన్న దుర్మార్గపూరిత చిల్లర రాజకీయాలతో లక్ష మంది రైతుల పంటలను ప్రభుత్వం ఎండబెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి 25 వేల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.100 రోజుల కాంగ్రెస్ పాలనపై గాదరి కిషోర్ నవతెలంగాణతో మాట్లాడారు.

6 గ్యారంటీలు అమలవుతున్నాయా? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి?

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అన్నారు. మహిళలకు రూ.2500, 2 వేల పెన్షన్ ను రూ.4 వేలు, వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మాయమాటలు చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. .అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు.

ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఏమిటి?

100 రోజుల కాంగ్రెస్ పాలనలో 240 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్, బిజెపిలు పరస్పరం విమర్శించుకోవడం తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. 300 పిల్లర్లు గల కాళేశ్వరంలో ఒకటో రెండో కృంగిపోతే బాగు చేసేది పోయి ఆ సాకుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి మోసపూరితమైన విధానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ హామీలు అమలయ్యే వరకూ ప్రజలతరపున పోరాడుతాం. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలను రైతుబంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్ని రద్దు చేశారు. రైతు సంక్షేమ విధానాలతో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్ రాష్ట్రానికి పోటీగా నిలిచింది. కానీ నేడు అసమర్ధ కాంగ్రెస్తో పంటలు ఎండిపోయి అధమ దుస్థితికి వచ్చింది. మిషన్ భగీరథతో రాష్ట్రవ్యాప్తంగా తాగునీరు ఇచ్చిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది. బీఆర్ఎస్ పాలనలో మార్చి ఏప్రిల్ నెలల్లో కూడా చెరువులు అలుగులు పోసేవని నాడు జాలువారిన పొలాలు నేడు బీటలు వారాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ నీళ్ల ట్యాంకర్లు కనిపించలేదని కాంగ్రెస్ పాలనలో అప్పుడే నీళ్ల ట్యాంకర్లు కనిపిస్తున్నాయి.

ఉద్యోగాల భర్తీ విషయంలోనూ, నోటిఫికేషన్ల విషయంలోనూ కాంగ్రెస్ విధానం ఎలా ఉందనుకుంటున్నారు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కొత్త నోటిఫికేషన్ల ద్వారా ఎవరిని నియామకం చేయలేదు. గత ప్రభుత్వంలో వేసిన నోటిఫికేషన్ల ద్వారా ఎంపికైన వారికి మాత్రమే నియామక పత్రాలు అందజేశారు. టెట్ పరీక్ష ఫీజు 200 నుండి 1000 కి పెంచడం చాలా దుర్మార్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినప్పటికీ నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించలేదు. గురుకుల టీచర్లకు ఏ ప్రాతిపదికన నియామక పత్రాలు అందజేశారో వారికే తెలియాలి. కనీసం మార్కులు కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తుంగతుర్తిలో అభివృద్ధి ఏ విధంగా ఉంది?

తుంగతుర్తి ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ గత ప్రభుత్వంలో విడుదలైన నిధులతోనే పనులు చేస్తున్నారే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు శూన్యం. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి,సెంట్రల్ లైటింగ్ సిస్టంతో డివైడర్ ఫోర్ వే, రావులపల్లి తుంగతుర్తి రోడ్లన్నీ కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన నిధులతో అభివృద్ధి చెందినవే. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచలేకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే అది బిఆర్ఎస్ తోనే సాధ్యం.

నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సూచన ఏమిటి?

రాష్ట్రంలో ఒకరిద్దరు నాయకులు వారి స్వలాభం కోసం పార్టీ మారుతున్నారే తప్ప కార్యకర్తలు ఎల్లవేళలా పార్టీకి అండగా ఉంటున్నారు. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజలతో మమేకమై, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం పాటుపడతాను.

నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు



నవతెలంగాణ-డెస్క్

ఈ నెల 19న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్ నామినేషన్ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశం పోతరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిలుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, యండి అబ్బాస్‌తో పాటు రాష్ట్ర నాయకులందరూ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుండు వెంకట్ నర్సు మండల కార్యదర్శి మద్దెపురం రాజు,ఎండి ఖలీల్,బత్తిని బిక్షం పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామ పరిధిలో గల గురుకుల సైనిక్ శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆకస్మిక తనిఖీని మంగళవారం నిర్వహించారు. సందర్భంగా కళాశాలలోని వంటగది, భోజనశాల, స్టోర్ రూమ్‌తో పాటు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను వాటిని వంట పాత్రలను, ఆహార పదార్థాలను పరిశీలించారు. అలాగే కళాశాల నుండి వివిధ వ్యర్థ పదార్థాలను పడవేయ ప్రదేశాలను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. యాదగిరి, సిబ్బంది ప్రభాకర్, శేఖర్ రెడ్డి, కవిత, తో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగ శర్మ, డాక్టర్ సరోజ, కేర్ టేకర్ డాక్టర్ బి.శ్రీలత, అసిస్టెంట్ టేఖర్ సుష్మ ,కళాశాల అధ్యాపక బృందాం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తున్న జహంగీర్‌ను గెలిపించండి



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)రూరల్

ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తున్న జహంగీర్‌ను గెలిపించండని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం మండలంలోని తుక్కాపురం, రహిఖాన్ పేట గ్రామాల్లో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ జహంగీర్ అనేక ప్రజా పోరాటాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి, అట్టి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పోరాటాలు చేసిన చరిత్ర జహంగీర్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ కార్యదర్శి మల్లెల శ్రీశైలం గాదే ఎల్లేష్ జి రాంబాబు నిమ్మల యాదయ్య ఎరుకల కళమ్మ లక్ష్మి మల్లె బాల నరసింహ ఎండీ రహీం ఎరుకల పాపయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపు తథ్యం

- పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ



నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జెపి గార్డెన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేడు (17న) నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజ రెడ్డి, జింకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, పున్న రమేష్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్ర రావు, కూనూరు సాయికుమార్ గౌడ్, బత్తుల కృష్ణ గౌడ్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం, నల్ల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని ముద్దాపురం చెందిన మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, వేములకొండ ఎంపిటిసి సామ రాంరెడ్డి మంగళవారం తిరిగి తన అనుచర గనంతో భువనగిరిలో నిర్వహించిన పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో సుమారు 200 మందితో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, జెడ్పీటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, పాశం సత్తి రెడ్డి, కేశిరెడ్డి నీరజారెడ్డి,పల్లెర్ల సుధాకర్, పులిపలుపుల రాములు, వెంకట్ రెడ్డి, సామ చంద్రారెడ్డి, సూదిని నర్సింహ, సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిని సత్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రాజపేట

కురుమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చల్లూరుకు చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రైతు బిడ్డా బింగి కరుణాకర్‌ని మంగళవారం తన నివాసంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేయడం జరిగింది.

జవహర్ బాల్ మంచ్ జిల్లా కోఆర్డినేటర్‌గా వెంకటేష్

భువనగిరి:జవహర్ బాల్ మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్‌గా భువనగిరి పట్టణానికి చెందిన కొడారి వెంకటేష్‌ను నియమించినట్లు జవహర్ బాల్ మంచ్ (జేబిఎం) రాష్ట్ర కోఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా జవహర్ బాల్ మంచ్ కోఆర్డినేటర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తనను జిల్లా కోఆర్డినేటర్ గా నియమించిన జవహర్ బాల్ మంచ్ జాతీయ కన్వీనర్ అశోక్ మరిదాస్, రాష్ట్ర కో- ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్, రాష్ట్ర చైర్మన్ మామిడి రుషికేశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు కొడారి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీరామనవమి వేడుకలు

రాజపేట: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవారం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ ట్రస్టు శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఈతంతు జరగనుంది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కళ్యాణోత్సవం జరుపనుండగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేశారు. కళ్యాణోత్సవంలో బల్ల దామోదర్, రంగ నర్సింలు దంపతులు పాల్గొననున్నారు. శ్రీరామ నవమి రోజు ఆచారంగా కొనసాగుతున్న శ్రీ స్వామివారి కల్యాణోత్సవం ఈసారి మరింత విశేషంగా జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని తరిమికొడదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ- నకిరేకల్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఎన్నికలలో కనీస డిపాజిట్ రాకుండా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. మంగళవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఆ పార్టీ అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వ్యక్తి జహంగీర్ పార్లమెంటులో ప్రజల తరపున పోరాడుతారన్నారు. మన ప్రాంతంలో పెండింగ్ ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేసే వ్యక్తి అని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి లక్ష్మీనరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, వెంకట రంగారెడ్డి, నరసింహారెడ్డి, శంబయ్య పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగా నే ప్రజా సమస్యల పరిష్కారం

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు. చీమలగడ్డ ఏరియా కార్యదర్శి వంటేపాక కృష్ణ, నాయకులు సాకుంట్ల నరసింహ, మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న, ఏర్పుల రాజేశ్వర్, సిహెచ్ నాగమణి, పన్నాల శశికళ పాల్గొన్నారు.



'మందకృష్ణను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు'

నవతెలంగాణ -నకిరేకల్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉన్నామని చెప్పడం అబద్ధమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి మాదిగలపై తన మనసులో నింపుకున్న విషాన్ని ఒక్కొక్కడిగా బయటపెడుతున్నాడన్నారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు రావలసిన రాజకీయ వాటాను రాకుండా చేసింది రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. మాదిగలను మోసం చేసినందుకు త్వరలో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ , మాచర్ల వెంకట్, జిల్లా ప్రశాంత్, వంగూరి నరేష్, మాచర్ల శ్రీను మాదిగ పాల్గొన్నారు.



విశ్వకర్మ యోజన పథకంలో మహిళలు ఆర్థికాభివృద్ధి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళా సాధికారత, కులవృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉదేశంతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజన పథకం అమలు చేస్తున్నారని విశ్వకర్మ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యాం అన్నారు. మహిళలకు కుట్టుశిక్షణ, 18 రకాల కులవృత్తుల వారికి నైపుణ్యం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శిక్షణ పొందిన వారికి లక్ష రూపాయల రుణాన్ని అందించే ఉద్దేశంతో ఇండియన్ బ్యాంకు అధికారి కన్నదాస్ అర్హులైన వారికి 5 శాతం వడ్డీతో ఋణం ను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రవి, యాదమ్మ జూలూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్‌లో బీజేపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ పట్టణంలో బీజేపీ కార్యాలయాన్ని ఆ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, సోమ నరసింహ, కోమటి వీరేశం,దాసరి మల్లేశం, మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, బోడ ఆంజనేయులు, దూస గణేష్, బొబ్బిలి శివ, కాసాలా జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య ఇటీవల ప్రమాదానికి గురై, ఐకాన్ హాస్పిటల్,నల్గొండలో చికిత్స పొందుతున్నాడు. ఆయన్ను మంగళవారం గ్రామ మాజీ వార్డు సభ్యులు ,శిరబోయిన నాగరాజు యాదవ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. పరామర్శించిన వారిలో గ్రామానికి చెందిన మిడిదొడ్డి ధనుంజయ్య,మద్దెల శివాజి,చింతకుంట్ల లింగస్వామి,అక్కినపల్లి శ్రవణ్ కుమార్, తదితరులు ఉన్నారు.



ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రామ్మూర్తి మంగళవారం తెలిపారు. సమాచారంమేరకు మండలకేంద్రంలో ఉదయం 6 గంటల సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండడంతో వెంటనే ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా నియమ నిబంధనలు పాటించకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ- నకిరేకల్

పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 17న స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిదులు, నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, యువకులు, మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెలిబుచ్చుకుంటుందని, ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 12 పార్లమెంటు సీట్లు గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. లీడర్లు పార్టీలు మారినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని,తెలంగాణ సమాజం బీఆర్ఎస్ వైపు చూస్తున్నదని పేర్కొన్నారు.

నాలుగు లైన్ల రోడ్డుకు మార్కింగ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో 12 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న నలుగు లైన్ల రోడ్డుకు మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ సంతోష్ ఆధ్వర్యంలో రోడ్డు నుంచి 33 ఫీట్ల దూరం వరకు రోడ్డు ఇరువైపులా మార్కింగ్ చేశారు. మార్కింగ్ అనంతరం విస్తరణ పనులు ప్రారంభిస్తున్నట్లు ఏ ఈ చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జేడీఏ

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ సందర్శించారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం చూసుకొని ఎటువంటి తాలు, మట్టి పెళ్ళలు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మండల సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరా, కమిటీ సభ్యులు బిరుదోజు యాదమ్మ, ఫర్హానా, భవాని, చంద్రకళ, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి కుమార్, అనూష, రైతులు పాల్గొన్నారు.

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన

మిర్యాల సీతారామచంద్ర స్వామి దేవాలయం

- ఏర్పాట్లు పూర్తి దేవాలయ కార్యనిర్వాహణ అధికారి కుశలయ్య

నవతెలంగాణ-నూతనకల్





రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల సీతారామచంద్ర స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీర్చే గొప్ప ఆధ్యాత్మిక దేవాలయంగా విరాజిల్లుతుంది. గత ఉమ్మడి రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్ల మరుగున పడ్డ ఆలయ ప్రతిష్ట వైభవం ప్రజాదారణ స్వరాష్ట్ర పాలనలో నూతన జిల్లాలో అభివృద్ధికి పురుడుపోసుకుంది. గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ సురేంద్ర మోహన్ సుమారు 11 లక్షల 95 వేల నిధులు కేటాయించి ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం ఆలయంలో గదుల పునర్నిర్మాణం చేయడంతో ఆలయ పరిసరాలు అందంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు పూర్వ వైభవానికి సిద్ధమవుతుంది, శ్రీరామ నవమి ,సందర్భంగా పది రోజుల పాటు ఈ ఆలయంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి సూర్యాపేట నల్లగొండ ఖమ్మం వరంగల్ మహబూబాద్ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు ఆలయాన్ని చేరుకుంటారు. ఆలయ విశిష్టత పూర్వం ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. శ్రీ రాముడు కైకేయి కోరిక మేరకు అయోధ్యను వదలి సీతా లక్ష్మణ సమేతంగా అరణ్యవాసానికి వెళుతుండగా ప్రస్తుత ఆలయ ప్రాంగణంలో కొంత సేపు సేద తీరాడని అని ప్రచారంలో ఉంది. అందువల్ల ఎక్కడ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆలయ నిర్మాణం జరిగినప్పటి నుండి నేటి వరకు ప్రతి యేటా శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ధ్వజారోహణం సందర్భంగా వేసి గరుడ ముద్దను ఆరగించిన మహిళలకు సంతాన ప్రాప్తి కలుగుతుందని, భక్తులు వెంటనే కోరికలు తీరుతాయని వారి నమ్మకం.

ప్రత్యేక ఆకర్షణగా గాలిగోపురం

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల లోనే,ఎత్తైన గాలిగోపురం లలో ఒకటైన ఈ గోపురం 1942లో కాస రంగయ్య నిర్మించిన ఈ ఆలయం లో గొప్ప శిల్పకళా సంపద ఉంది 52 అడుగుల ఎత్తు కలిగి ఉన్న భారీ గాలిగోపురం ఈ ఆలయ విశిష్టత చెప్పుకుంటున్నారు గాలిగోపురం పై రామాయణం మహాభారతం ఇతివృత్తాలను యుద్ధాలు చేసే సంఘటనలను తెలియజేసే శిల్పకళను కలిగిన ఉండటం ఈ గాలి గోపురం యొక్క ప్రత్యేకత కోనేరు 1942 వ సంవత్సరంలో ఆలయానికి చెందిన కోనేరును దాదాపు 50 అడుగుల లోతు రాతి కట్టడంతో మెట్లు కట్టారు అందులో ఇప్పటికీ నీరు ఉండడం విశేషం,,,, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి,,,,,, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి, కళ్యాణ మహోత్సవం పట్టు వస్త్రాలను ప్రభుత్వం అధికారికంగా అందించాలి ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన మిరియాల సీతారామచంద్రస్వామి ఆలయం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనీ ప్రజలు కోరుతున్నారు.

కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి దేవాలయ కార్య నిర్వహణ అధికారి కుశలయ్య

సుమారు ఆరు జిల్లాల నుండి వచ్చే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ ఏర్పాట్లను పూర్తి చేశాం. మంగళ వారం అంకురార్పణ, బుధవారం హోమం,ధ్వజారోహణ, కళ్యాణం ,గురువారం రథోత్సవం, పూర్ణాహుతి, బండ్ల తిరుగుడా శనివారం పొన్న సేవ, ఏకాదశ సేవలునిర్వహిస్తున్నాం.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలి.

మేనిఫెస్టోలో బీసీల డిమాండ్లు లేకపోవడం విచారకరం

- బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-రాజాపేట

బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోలో దేశ జనాభాలోని 60 శాతం జనాభా గల బీసీల ఉసే లేకపోవడం బాధాకరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా నాటి నుండి నేటి వరకూ బడుగు బలహీన వర్గాలకు సకల రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల చిరకాల కోరిక ఐన బీసీ రిజర్వేషన్లు పెరుగుదల, బిసి కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించుట, బీసీల సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఏ అంశాలు కూడా మేనిఫెస్టోలో చేర్చకపోవడం చూస్తుంటే బీసీలను అణిచివేయాలనె కుట్రలకు ఆజ్యం పోస్తుంది అన్నారు. బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ సమావేశంలో ... పోత్నక్ ప్రమోద్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి పట్టణం లోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అతిథులు పార్లమెంటు ఇంచార్జ్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లను శాలువాలు,తలాపాగలు, పూల మాలలతో సన్మానించారు.

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన ఉదరి సంజీవ(55) అనారోగ్యం కారణంగా మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఉదరి సంజీవ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. సంజీవకు భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ...మండలంలోని కొత్తపేట గ్రామం ఎర్ర కాలువ తండాకు చెందిన తేజావత్ నరసింహ (35) గత సంవత్సర కాలం నుండి భార్యతో సంసార విషయంలో గొడవలు అయ్యి పెద్దమనుషుల సమక్షంలో గుడి కాగితాలు తీసుకొని విడిగా ఉంటున్నాడు. తేజావత్ నరసింహ కు తన భార్య పిల్లలకు దూరంగా ఉంటున్నారని మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం మండలంలోని అవంతిపురం గ్రామ శివారులో గల బాలాజీ నగర్ టౌన్ షిప్ లో ఒక చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతిని తల్లి తేజవతి లాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

ఐఐటి భువనేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్నో పేస్టుకి న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ కుమార్ తెలిపారు. 8వ తరగతికి చెందిన ఎస్.కె జినత్, ఏడవ తరగతి చెందిన ఎన్ లోహిత, ఏ. శ్రీ ఆకాంక్ష సెకండ్ లెవెల్ కు ఎంపికయ్యారని తెలిపారు. స్పెషల్ క్యాంపుకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.